ChimataMusic.com

# చక చక సాగే చక్కని బుల్లెమ్మ..

**చిత్రం: మల్లెపువ్వు (1978)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

చక చక సాగే చక్కని బుల్లెమ్మ..
మిసమిసలాడే వన్నెల చిలకమ్మ!!
నీ పేరేమిటో?? నీ వూరేమిటో??
నీ పేరేమిటో?? నీ వూరేమిటో??

గల గల పారే ఏరే నా పేరు..
పొంగులు వారే వలపే నా వూరు!!
చినదానను వేచినదానను..
చినదానను వేచినదానను!!

**చరణం 1:**

కన్నులు చెదిరే.. వన్నెల చిలకా.. నీ వయసే ఎంత??
కన్నులు చెదిరే.. వన్నెల చిలకా.. నీ వయసే ఎంత??
చూసే కనులకు.. రాసే కవులకు.. ఊహకు రానంతా!!
ఊహకు రానంతా!!

అందీ అందక ఊరించే నీ మనసు లోతెంత?? హో..

మమతే ఉంటే.. దూరమెంతో లేదు..

నా మనసే నీ వెంటె నీడల్లే ఉంటుంది!!

కసి కసి చూపులు చూపే నోగ్గాడా..

ముసి ముసి నవ్వులు విసిరే మొనగాడా!!

నీ పేరేమిటో?? నీ వూరేమిటో??

నీ పేరేమిటో?? నీ వూరేమిటో??

పదములు పాడే వేణువు నా పేరు..

మధువులు చిందే కవితే నా ఊరు!!

చినవాడను.. నే నీవాడనూ

చినవాడను.. నే నీవాడను!!

## చరణం 2:

వరసలు కలిపే.. ఓ చినవాడా.. నీ వలపే ఎంత??

విలువే లేనిది, వెలకే రానిది, వలపే కొండంత..

నా వలపే జీవితమంత!!

నిన్నే కోరిన కన్నె బ్రతుకులో వెన్నెల ఎపుడంటా?? హో..

గుండెల గుడిలో.. దేవివి నీవంటా..

సయ్యంటే.. ఈనాడే.. నీకు నాకు పెళ్ళంట!!

చల్లని గాలి సన్నాయి ఊదింది..

పచ్చిక వెచ్చని పానుపు వేసింది..

కల నిజమైనది.. ప్రేమ ఋజువైనది..

కల నిజమైనది.. ప్రేమ ఋజువైనది!!